మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 166
పేజీలు : 3

ఆదివారం 11 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఢిల్లీ వేదికగా భట్టి గర్జన




**టీ మీడియా, జనవరి 10, ఢిల్లీ :**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు కోరారు. శనివారం నాడు న్యూఢిల్లీలోని అశోకా హెూటల్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 'ప్రి-బడ్జెట్ల సమావేశంలో ఆయన పాల్గొని తెలంగాణ ప్రభుత్వ విన్నపాలను కేంద్రం ముందుంచారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆ ఎమ్మెల్యే కన్ను పడితే

# భూమి ఖల్లాసే...?

## వందల కోట్ల విలువైనవి చెరబట్టిన ఆరోపణలు

- బీఆర్ఎస్ హయాంలో హద్దూ అదుపూ లేదు




**టి మీడియా, జనవరి 10 , ప్రత్యేక ప్రతినిధి :**
పటాన్‌చెరు నియోజకవర్గం టెక్నికల్‌గా సంగారెడ్డి జిల్లాలో ఉన్నా. హైదరాబాద్ మహానగరంలో భాగంగానే భావిస్తుంటారు అంతా. ఇక ఔటర్ రింగ్ రోడ్డుకి అనుకునే ఉంటాయి సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలు. దాంతో ఇక్కడ భూముల విలువ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన అవసరం లేదు. రేట్ల పరంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పోటీ పడుతుంటాయి పటాన్ చెరు, అమీన్‌పూర్, తెల్లాపూర్, కొల్లూరు భూములు. సరిగ్గా ఇక్కడే తన పొలిటికల్, మజిల్ పవర్ వాడి పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూముల్ని చెరబడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏ ల్యాండ్ మీదైనా సార్ కన్నుపడితే ఖల్లాసేనని చెప్పుకుంటారు నియోజకవర్గంలో. 2014 నుంచి ఆయనే ఇక్కడ ఎమ్మెల్యే. దీంతోనియోజకవర్గంలో గవర్నమెంట్ ల్యాండ్ ఎక్కడెక్కడ ఉందో అణువణువూ మహిపాల్‌రెడ్డికి తెలుసు. సరిగ్గా హైదరాబాద్ రియలెస్టేట్ రంగం పుంజుకునే టైంకి బీఆర్ఎస్ అధికారంలో ఉండటం, ఆ పార్టీ తరపున ఆయనే ఎమ్మెల్యేగా కొనసాగడంతో ఇక హద్దూ అదుపూ లేకుండా. కంటికి నదురుగా కనిపించిన ప్రభుత్వ భూమినల్లా కబ్జా చేశారంటూ తీవ్ర ఆరోపణలున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆయన అనుచరులు కూడా అప్పనంగా కాజేశారని చెప్పుకుంటారు. అమీన్‌పూర్‌లో గోల్డెన్ కీ అనే వెంచర్ వేశారు ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి. అదంతా ప్రభుత్వ భూమేనని అప్పట్లో ఆయన ప్రత్యర్థులు ఆరోపించారు. ఇక పటాన్‌చెరు అతిపెద్ద పారిశ్రామికవాడ. గతంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇక్కడ కార్మిక సంఘ నాయకుడిగా పని చేశారు. ఆ క్రమంలో అప్పుడు కూడా ఏదో ఒక వంకతో యాజమాన్యాల నుంచి అడ్డగోలు వసూళ్ళకు పాల్పడ్డారన్న ప్రచారం జరిగింది. ఇక సార్ ఎన్నికల ఖర్చులో మెజార్టీ వాటా వివిధ పరిశ్రమల యాజమాన్యాలదేనట. ఎలక్షన్ టైం వస్తే చాలు ఫండింగ్ పేరుతో ఎమ్మెల్యే, ఆయన అనుచరుల పంట పండినట్టేనని అంటున్నారు. ఇక మహిపాల్ రెడ్డికి మైనింగ్ బిజినెస్ కూడా ఉంది. సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ పేరుతో తమ్ముడు మధుతో కలిసి మైనింగ్ వ్యాపారం చేస్తున్నారాయన. పవర్ ఉంది, పలుకుబడి ఉంది, చేతిలో మైనింగ్ కంపెనీ ఉంది. ఇంకేరా ఆ దెబ్బకు పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుట్టలన్నీ పాము పుట్టల సైజ్‌కు తరిగిపోయాయట. రూల్స్ గీల్స్ జాన్తానై అడ్డొచ్చిన కొండను అడ్డంగా పిండి చేసేయడమేనంటూ విచ్చలవిడి మైనింగ్ చేశారన్న ఆరోపణలున్నాయి. ఎమ్మెల్యే మైనింగ్ కంపెనీపై గతంలో ఏకంగా ఈడీ దాడులు జరిగాయి. మహిపాల్‌రెడ్డి, ఆయన సోదరుడి ఇంట్లో సోదాలు చేశారు అధికారులు. ఆ టైంలో వందల కోట్ల రూపాయల విలువైన డాక్యుమెంట్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. 300 కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ కేసులో సోదాలు నిర్వహించిన ఈడీ తాజాగా 80 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది. అలాగే అనుమతి లేని చోట మైనింగ్ చేసినట్టు నిర్ధారించింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆడిందే ఆట పాడిందే పాటగా నడిచింది. అందుకే అక్రమ మైనింగ్ అని తెలిసి కూడా అధికారులు ఎవ్వరూ అడ్డు చెప్పలేకపోయారట. దాన్ని ఆసరా చేసుకుని గూడెం బ్రదర్స్ కొండలు, గుట్టల్ని మాయం చేసేశారని చెప్పుకుంటారు. ఇక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహిపాల్ రెడ్డి అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లా మైనింగ్ అధికారులు మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుకి చెందిన గ్రానైట్ కంపెనీలపై దాడులు చేశారు. ఆ రైడ్స్‌లో సంచలన విషయాలు బయటపడ్డాయి. ప్రభుత్వానికి కట్టాల్సిన సీనరేజిని భారీగా ఎగ్గొట్టారని గుర్తించి భారీగా ఫైన్ వేశారు. 72.87 లక్షల మెట్రిక్ టన్నుల ఖనిజాన్ని తవ్వేసి కేవలం 8.48 లక్షల మెట్రిక్ టన్నులకే సీనరేజీ చెల్లించినట్టు గుర్తించారు. దీంతో మొత్తం కలిపి 341 కోట్ల రూపాయల సీనరేజీ చెల్లించమంటూ మదుసూధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు. ఇదే కేసులో ఎమ్మెల్యే తమ్ముడు జైలుకి వెళ్లి వచ్చారు. ఇక ఆ తర్వాత 2025 జులైలో కాంగ్రెస్‌లో చేరారు మహిపాల్ రెడ్డి. కేసుల నుంచి ఉపశమనం కోసం, అలాగే ప్రభుత్వానికి చెల్లించాల్సిన 341 కోట్ల పెనాల్టీ నుంచి తప్పించుకోవడానికే కండువా మార్చేసినట్టు అప్పట్లో గుసగుసలు వినిపించాయి. ఇలా అక్రమంగా సంపాదించిన డబ్బుల్నే ఆయన ఎన్నికల్లో మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చుచేసి గెలుస్తున్నారన్నది ప్రత్యర్థుల ఆరోపణ. మహిపాల్‌రెడ్డికి ప్రజా బలంకంటే డబ్బు బలమే ఎక్కువని ఆయన ప్రత్యర్థులు ప్రచారం చేస్తుంటారు. ఇక ఇదే సమయంలో మహిపాల్‌రెడ్డి మళ్ళీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్న ప్రచారం కొద్ది రోజులుగా జరుగుతోంది. ఒకవేళ అదే నిజమైతే పాత కేసుల్ని మళ్ళీ తిరగదోడతారా అన్నది నియోజకవర్గంలో నడుస్తున్న తాజా చర్చ. ఓవరాల్‌గా గూడెం బ్రదర్స్ పటాన్‌చెరు ఏరియాలోని ప్రభుత్వ భూముల్ని చెరబడుతున్నారని, అక్రమ దందాలతో అడ్డగోలుగా సంపాదించిన సొమ్మును రాజకీయంగా నిలదొక్కుకోవడానికి వాడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.





## 73 మంది రాజ్యసభ సభ్యుల

# పదవీ విరమణ

**టి మీడియా, జనవరి 10 ,ఢిల్లీ బ్యూరో :**
ఈ ఏడాది మార్చ్ నుంచి నవంబర్ మధ్య 73 మంది రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ఇక, దీనిపై రాజ్యసభ సచివాలయం నాడు బులిటెన్ విడుదల చేసింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి 10 మంది, మహారాష్ట్ర నుంచి ఏడుగురు, తమిళనాడు నుంచి ఆరుగురు, పశ్చిమ బెంగాల్, బీహార్ నుంచి ఐదుగురి చొప్పున ఉన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల నుంచి నలుగురి చొప్పున, అస్సాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్ల నుంచి ముగ్గురి చొప్పున, తెలంగాణ, ఛత్తీస్ గఢ్, హర్యానా, ఝూరా?ండ్ ల నుంచి ఇద్దరి చొప్పున, హిమాచల్ దేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, ఉత్త రాఖండ్ల నుంచి ఒక్కొక్కరి చొప్పున పదవీ విరమణ చేయనున్నారు.


**తెలుగు రాష్ట్రాల నుంచి వీరే**
అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వైసీపీ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబో స్ తో పాటు టీడీపీ సభ్యుడు సానా సతీష్ బాబు ఈ జాబితాలో ఉన్నారు. ఇక, ఈసారి ఏపీ నుంచి నాలుగు స్థానాలు కూటమి ప్రభుత్వానికి దక్కనున్నాయి. కాగా, తెలంగాణ నుంచి బీఆర్ఎస్ సభ్యుడు కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి కేశవరావు రాజీనామాతో జరిగిన ఉప ఎన్నికలో ఎన్నికైనసుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ పదవీ విరమణ చేస్తారు. ఇక, తెలంగాణలో రెండు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోవడానికి అవకాశం ఉంది.

## ఆయన టెండర్ వేస్తే దక్కి తీరాల్సిందే

2లో..

## పురపాలక ఎన్నికల్లో 75 రకాల గుర్తులు

- చెల్లించాల్సిన 'డిపాజిట్'లు




**టి మీడియా, జనవరి 10 ,హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి. మరోవైపు నగర, పురపాలికల్లో ఎన్నికల ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను ప్రకటించనుంది. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సిబ్బంది శిక్షణకు సంబంధించి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఎన్నికల సంఘం గుర్తులను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం 75 రకాల గుర్తులున్నాయి. అభ్యర్థుల డిపాజిట్‌లను కూడా ఖరారు చేశారు. పురపాలికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ. 1,250, ఇతరులు రూ. 2,500, కార్పొరేషన్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూ. 2,500, ఇతరులకు రూ. 5 వేలుగా అధికారులు నిర్ణయించారు.

**ఏర్పాట్లు పూర్తి చేయాలి**
మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ (ఎస్?ఈసీ) రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లు,

## తెలంగాణలో డిగ్రీలో ఇంటర్న్‌షిప్ తప్పనిసరి

- వచ్చే ఏడాది నుంచే అమలులోకి



**టి మీడియా, జనవరి 10 ,హైదరాబాద్ బ్యూరో :**
ఇప్పుడు కొలువులన్నీ నైపుణ్యం ఉన్న వారినే వరిస్తున్నాయి. తమ అవసరాలకు అనుగుణంగా పని చేయడమే ప్రధాన లక్షణం అని పరిశ్రమలు తెగేసి చెబుతున్నాయి. ముఖ్యమంత్రి రేంవత్ ?రెడ్డి సైతం విద్యాశాఖ అధికారులతో ఎప్పుడు సమీక్ష నిర్వహించినా విద్యార్థులకు నైపుణ్యాలు ఎలా పెంచుతారు? ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎలా కల్పిస్తారని ప్రశ్నిస్తున్నారు. అందుకే విద్యాశాఖ ఈ దిశగా రంగంలోకి దిగింది.

**తప్పనిసరిగా అమలు**
ప్రాథమికంగా చర్చించాక రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. డిగ్రీ మూడో సంవత్సరంలో ఒక సెమిస్టర్‌లో ఈ సౌకర్యం కల్పించాలని భావిస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం(2026-27)లో ఇంటర్న్‌షిప్/అప్రెంటిస్‌షిప్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది.

**స్టైఫెండ్‌తో కూడిన ఇంటర్న్‌షిప్**
ఇంటర్న్‌షిప్ అంటే విద్యార్థులు వివిధ పరిశ్రమలు, కార్యాలయాలు, దుకాణాల్లో కొన్నాళ్లు ఉద్యోగంలా పని చేయాల్సి ఉంటుంది. ఒక రకంగా ఇది కూడా శిక్షణ. ఉచితంగా ఇంటర్న్‌షిప్ చేయాలంటే వారు ఆసక్తి చూపకపోవచ్చని ప్రభుత్వ డిగ్రీ

మిగతా 3లో..

# బారులు తీరిన ప్రయాణికులు

- నందిగామ జంక్షన్ దగ్గర నరకయాతన



**టీ మీడియా, జనవరి 10, అమరావతి బ్యూరో**
తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. స్కూళ్ల, కాలేజీలకు సెలవులు ఇవ్వటంతో నగరాల్లో స్థిరపడినవారు పల్లెబాట పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్? నుంచి ఏపీలోని స్వస్థలాలకు బయల్దేరుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్?-విజయవాడ రహదారిపై రద్దీ పెరిగింది. టోల్?ప్లాజాల దగ్గర భారీగా ట్రాఫిక్? జామ్?లు ఏర్పడుతున్నాయి. ప్రయాణం సాఫీగా సాగేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

**భారీగా ట్రాఫిక్ అంతరాయం**
సంక్రాంతి పండగను పురస్కరించుకొని హైదరాబాద్? నుంచి పెద్ద ఎత్తున కార్లు, బస్సులు ఇతర వాహనాల్లో సొంత ప్రాంతాలకు ఆంధ్ర ప్రాంతవాసులు తరలి వస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద జాతీయ రహదారిపై హైవే అండర్ పాస్ బ్రిడ్జికి అనుసంధానంగా అప్రోచ్ రోడ్డు నిర్మాణం అసంతృప్తిగా నిలిచిపోయింది. దీనివల్ల ఈ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. సర్వీస్ రోడ్డు మీద నుంచి వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి. దీనివల్ల హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు వాహనాలు రావటానికి నందిగామ వై జంక్షన్ వద్ద నరకయాతన అనుభవిస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కావడం వల్ల కిలోమీటర్ల మేర కార్లు బారులు తీరుతున్నాయి. దీంతో నందిగామ మీదుగా హైవేపై వచ్చే వాహనాలు సైతం ట్రాఫిక్?లో ఇరుక్కున్నాయి. నందిగామ వై జంక్షన్ నుంచి నందిగామ పట్టణంలోకి వెళ్లే రహదారిలోనూ ట్రాఫిక్ జామ్ అయింది. పండుగకు వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిసినా కూడా కీసర టోల్ ప్లాజా నిర్వాహకులు, హైవే అథరిటీ అధికారులు కనీసం రోడ్డుకు మరమ్మతులు చేయించకపోవడం గమనార్హం. సర్వీస్ రోడ్డుపై గుంటలను పూడ్చలేదు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. విజయవాడ డీసీపీ లక్ష్మీనారాయణ, సీఐ లచ్చు నాయుడు సంఘటనా స్థలానికి సందర్శించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తెల్లవారు జాము నుంచి వాహనాలు పెద్ద సంఖ్యలో టోల్ ప్లాజా దాటుతున్నాయని అధికారులు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా హైవే, పోలీస్ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. వాహనాల రద్దీ ఈ రోజు, రేపు భారీగా ఉంటుందని అధికారుల అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా సర్వీస్ రోడ్డుపై గుంటలకు పోలీసులు దగ్గరుండి మరీ పర్యవేక్షించి మరమ్మతులు చేయిస్తున్నారు. శనివారం రాత్రి నుంచి హైదరాబాద్? నుంచి వచ్చే వాహనాల రాక ఎక్కువగా ఉంటుంది. దీనికి అనుకూలంగా నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు అన్ని రకాలైన చర్యలను తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీ: సంక్రాంతి పండగ, వరుస సెలవుల నేపథ్యంలో కృష్ణాజిల్లాలో ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీ భారీగా పెరిగింది. వాహనాలను నియంత్రించలేక టోల్ గేట్, పోలీసులకు ఇబ్బంది తప్పడం లేదు. ఉదయం 5 గంటల నుంచి దాదాపు 10,000 వాహనాలు అధికంగా పెరిగినట్లు పోలీసులు ఈ సందర్భంగా వెల్లడించారు.

**పెరిగిన వాహన రాకపోకలు**
ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద సంక్రాంతి సెలవుల నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రాకపోకలు పెరిగాయి. భారీగా వాహనాలు వచ్చినప్పటికీ ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. టోల్ ప్లాజా పరిసరాల్లో పోలీసులు నిరంతరం పర్యవేక్షణతో ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా నియంత్రిస్తున్నారు. ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా అధికారులు భద్రతా ఏర్పాట్లను చేశారు. చిల్లకల్లు టోల్ గేట్ వద్ద ప్రశాంత వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచి ఉదయం 11 గంటల వరకు చిలకల్లు టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్ నుంచి ఆంధ్రా ప్రాంతానికి మొత్తం 13,567 వాహనాలు వెళ్లాయి. సొంత ఊర్లు వెళ్లేవారితో విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ సందడిగా మారింది. సొంత ఊరికి వెళ్లేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులు విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌కు చేరుకుంటున్నారు. పండుగ రద్దీని అధిగమించేందుకు అందుకు అనుగుణంగా ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు.

# ఇల్లు కడుతున్నారా-ఇసుక, కంకర రోడ్డుపై వేస్తే

- రూ.5 లక్షల జరిమానా, ఏడాది జైలు శిక్ష

**టి మీడియా, జనవరి 10 ,హైదరాబాద్ బ్యూరో :**

ఇళ్లు నిర్మించేందుకు ఆ దారి నిండా ఇటుక, ఇసుక, మట్టి వేయడం చూసే ఉంటారు. అలా రోడ్డుపై ఇసుక, మట్టి వంటివి ఉండటం వల్ల ఆ కాలనీవాసులు వచ్చి గొడవలు పడతారని ముందే ఆ ప్రాంత అధికారికి అంతోఇంతో ఇచ్చేసి జబర్దస్త్? చేయడం వంటివి చేస్తారు. ఇలా చేసి ఎవరైనా గట్టిగా అడిగితే బెదిరించడం ఇక కుదరదు. ఈ నేపథ్యంలో ఏకంగా జీహెచ్?ఎంసీ చట్ట సవరణకు ప్రతిపాదనలు చేసింది. మరికొన్ని రోజుల్లో ఆదేశాలు కూడా రానున్నాయి.



**ప్రభుత్వ కీలక నిర్ణయం**

హైదరాబాద్?లో రహదారి కాలుష్యాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్?ఎంసీ పరిధిలో రోడ్లపై ఇటుకలు, ఇసుక, మట్టి వంటి నిర్మాణ సామగ్రిని వేయడం, విక్రయించడంపై నిషేధం విధించేందుకు రంగం సిద్ధం చేసింది. నిబంధనలు పాటించని వారికి భారీ జరిమానాలు విధించడం, ఉల్లంఘనులకు ఏడాది పాటు జైలు శిక్ష పడేట్టు జీహెచ్?ఎంసీ చట్టంలో సవరణలు రాబోతున్నాయి.

**ప్రతిపాదనలు ఇలా**


జీహెచ్?ఎంసీ చట్టంలోని ఆర్టికల్? 112(2), (3), (20), (25), ఆర్టికల్? 115(39) ప్రకారం జులై 15 2025న అప్పటి పురపాలక శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో హైడ్రా కమిషనర్లు, జీహెచ్?ఎంసీ, ఇతర ఉన్నతాధికారులు సమావేశమై మార్పులు చేర్పులపై కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.చాలా మంది పాదచారులు, వాహనదారులు రహదారుల్లో, రద్దీ ప్రాంతాల్లో చెత్త పడేసేందుకు చిన్న డబ్బాలను ఏర్పాటు చేయడం, వ్యర్థాల నిల్వకు తాత్కాలిక ట్రాన్స్?ఫర్? స్టేషన్లను అందుబాటులోకి తేవడం, చెత్త నిర్వహణ కేంద్రాలను పెంచనున్నారు.

భవన నిర్మాణానికి సంబంధించిన వ్యర్థాలను అనధికారికంగా తరలించడం, ఇష్టానుసారం డంపింగ్? చేయడంపై నిషేధం ఉంటుంది. ఇసుక, ఇటుకలు, కంకర, మట్టి, ఇతర నిర్మాణ సామగ్రిని రహదారులు, కాలిబాటలపై అమ్మడాన్ని నిషేధిస్తున్నారు. రెండు, అంతకు మించి తప్పిదాలకు పాల్పడితే రూ.5 లక్షల జరిమానా, ఏడాది వరకు జైలు శిక్ష ఉండేలా సవరణ చేస్తున్నారు. నిర్మాణ వ్యర్థాలను జీహెచ్?ఎంసీ అనుమతి లేకుండా తరలించే వాహనాలకు మొదటి తప్పుగా రూ.లక్ష జరిమానా. ఒకవేళ ఆ వ్యర్థాలను నాలాలు, రోడ్లు, చెరువులు, కాలిబాటలు, ప్రజలు తిరిగే చోట పడేస్తే రెట్టింపు జరిమానా విధిస్తారు. జీహెచ్?ఎంసీ వెలుపల కూడా వ్యర్థాల నిర్వహణ సెంటర్?ను ఏర్పాటు చేసుకునే అధికారాన్ని కార్పొరేషన్?కు కల్పిస్తారు.రెండు, అంతకు మించి తప్పిదాలకు పాల్పడితే రూ.5 లక్షల జరిమానా, సంవత్సరం పాటు వరకు జైలు శిక్ష ఉండేలా సవరణ చేస్తున్నారు.ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ వస్తువుల విక్రయం, వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ సెక్షన్ 487-ఏను కొత్తగా జీహెచ్ఎంసీ చట్టంలో చేర్చనున్నారు.ఇసుక వల్ల రోడ్డుపై తీవ్ర ప్రమాదాలు : కొందరి నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారుతోంది. నిర్మాణాలకు అవసరమైన ఇసుకను వాడిన తర్వాత మిగిలిపోయినది అక్కడే రోడంతా పరచుకోగా, దానిపై నుంచి వెళ్తూ జారిపడి తీవ్ర గాయాలవుతున్నాయి. నగరంలో పలు చోట్ల రహదారుల పక్కన భవన, ఇతర నిర్మాణాలు చేపట్టడానికి యజమానులు వీటిని తీసుకొచ్చి నిర్మాణ స్థలాల పక్కన రహదారులపైనే నిల్వ చేసి వాడుకుంటున్నారు. ఆ ఇసుక వ్యర్థాలు గాలి వీచినప్పుడు రోడ్డుపైకి చేరుతోంది.ఈ ఇసుక, సిమెంట్?, కంకర తారు రహదారులపై విస్తరిస్తోంది. మరి కొందరు ఇసుకను ట్రాక్టర్లలో నిండా నింపుకొని రవాణా చేసే సమయంలో అకస్మాత్తుగా బ్రేకులు వేసినప్పుడు, అలాగే వేగంగా గాలులు వచ్చినప్పుడు ఇసుక రహదారులపై జారి విస్తరిస్తోంది. రహదారులపై పరుచుకున్న ఇసుకపై నుంచి ద్విచక్రవాహనదారులు వెళ్తూ జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# డ్రగ్స్ కంట్రోల్ హెచ్చరిక

- ఈ పిల్లల సిరప్ వాడొద్దు

**టి మీడియా, జనవరి 10 ,హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ , ఈస్ట్ జోన్, కోల్‌కతా నుంచి భారీ హెచ్చరిక అందింది. ఆల్మంట్ కిడ్ సిరప్ వినియోగాన్ని నిలిపివేయాలని స్పష్టం చేసింది. ఈ సిరప్‌లో అత్యంత విషపూరితమైన పదార్థమైన ఇథిలీన్ గ్లైకాల్ కల్తీ చేయబడినట్టు తేలింద ఇథిలీన్ గ్లైకాల్ కల్తీ ఉన్నట్లు గుర్తించిన సిరప్ వివరాలు అల్మాంట్-కిడ్ సిరప్ (లెవోసెటిరిజైన్ డైహైడ్రోక్లోరైడ్, మోంటెలుకాస్ట్ సోడియం సిరప్)బ్యాచ్ నెం. ఁూ-24002తయారీ తేదీ జనవరి-2025గడువు తేదీ డిసెంబర్-2026ఈ సిరప్‌ను ట్రైడస్ రెమెడీస్, ప్లాట్ నెం. డి-42, డి-43, ఫేజ్-××, ఇండస్ట్రియల్ ఏరియా, హాజీపూర్, వైశాలి-844102, బీహార్ తయారు చేసింది. ప్రజలు తమ వద్ద ఈ సిరప్ ఉన్నట్లయితే, దాని వాడకాన్ని తక్షణమే నిలిపివేయాలని, ఆలస్యం చేయకుండా సమీపంలోని డ్రగ్స్ కంట్రోల్ అథారిటీకి తెలియజేయాలని తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సూచించింది. అలాగే, ఈ ఉత్పత్తి తమ వద్ద ఉన్నట్టు నేరుగా తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కు టోల్-ఫ్రీ నంబర్ 1800-599-6969 ద్వారా కూడా సమాచారం ఇవ్వవచ్చని తెలిపింది. ఈ నంబర్ అన్ని పని దినాలలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పనిచేస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు, సహాయ సంచాలకులందరికీ, ఈ ఉత్పత్తి బ్యాచ్‌కు సంబంధించిన అందుబాటులో ఉన్న స్టాక్‌లను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పపంపిణీ చేయకుండా లేదా విక్రయించకుండా రిటైలర్లు, వ్యాపారులు, పంపిణీదారులు, ఆసుపత్రులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ మేరకు ఇప్పటికే తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ చర్యలు మొదలు పెట్టింది. ఈ సిరప్ వల్ల ఎవ్వరికీ ఎలాంటి హాని జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఇథిలీన్ గ్లైకాల్ విషపూరిత ప్రభావాల వల్ల కలిగే అనారోగ్యాలకు సంబంధించిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆసుపత్రులకు సూచనలు చేశారు.

# పార్టీ పటిష్టత కోసం ఐక్యతగా పనిచేద్దాం

**టీ మీడియా ,జనవరి 10 ,పెబ్బేరు :**



పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఐక్యతగా పని చేద్దామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. శుక్రవారం పేబ్బేర్ మండల కేంద్రంలోనీ ఎస్-ఎల్ వి ఫంక్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శివసేన రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు క్షేత్రస్థాయిలో ప్రజలకు సంక్షేమముల గురించి వివరించడంలో కార్యకర్తల అజెండా అని అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్ రాములు సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం రాజు వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు ధనలక్ష్మి మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు భోగి మంటలు

**టీ మీడియా, జనవరి 10, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన శ్రీ వాణి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సరంలో జరుపుకునే తొలి పండుగ ఈ సంక్రాంతి ఈ సందర్భంగా పాఠశాలలోనీ విద్యార్థినీలకు ముగ్గుల పోటీని (రంగవల్లులు) ఏర్పాటు చేశారు మరియు భోగి మంటలతో, భోగి పళ్ళతో, గాలిపటాల విన్యాసాలతో, విద్యార్థుల నృత్య ప్రదర్శనతో ఘనంగా సంక్రాంతి వేడుకలను పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల అడ్వైజర్ టీజే.విశ్వేశ్వర్ పాల్గొన్నారు మరియు ప్రిన్సిపాల్ లతా గంగాధర్ , విపి అభిలాష ఉపాధ్యాయులు శాంత , చైతన్య, నాగలక్ష్మి, నసీమ,రాదామని, శిరీష, పార్వతి, భారతి, స్వర్ణ, సాయ,రుచి,తెలుగు తిరుమలేష్, వెంకటేష్ గౌడ్,సతీష్ నసీబ్,నోఫెల్ సుభాషిప్ తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థునీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పాఠశాల విద్యార్థినీలకు నిర్వహించిన రంగవల్లుల పోటీలలో మొదటి బహుమతి జీ.వైష్ణవి,అమూల్య ,రెండవ బహుమతి సుహాసిని,ఐశ్వర మూడవ బహుమతి అల్కానంద,అలేఖ్య గెలుపొందిన విద్యార్థులకు మరియు పాల్గొన్న విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల అడ్వైజర్ టి.జె.విశ్వేశ్వర్ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగినది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీని నిర్వహించడం మరియు భోగి మంటలను ఏర్పాటు చేయడం, గాలిపటాలను ఎగురవేయడం, భోగి పళ్ళను విద్యార్థులకు ఆశీర్వచనాలుగా తలపై ఇలా విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి తెలియజేయడం జరిగినది. సంక్రాంతి పండుగను మూడు రోజులు మొదటి రోజు భోగి,రెండవ రోజు మకర సంక్రాంతి,మూడవ రోజు కనుమగా జరుపుకుంటాము. 8,9,10వ తరగతి విద్యార్థులకు ముగ్గుల పోటీని ఏర్పాటు చేయడం జరిగినది. ప్రతి విద్యార్థి కూడా ఒక మంచి సందేశాత్మకమైన ముగ్గులను రంగులతో అందంగా వేయడం ఉపాధ్యాయులందరినీ ఆకర్షించింది అని తెలియజేస్తూ అందరికీ ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చైనా మాంజా విక్రేతలపై ఉక్కుపాదం

- ఎస్ఐ ఉదయ్ కుమార్ హెచ్చరిక

**టీ మీడియా,జనవరి10, వెల్గటూర్:**



సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో, నిషేధిత చైనా మాంజా విక్రయాలు, నిల్వ,రవాణాపై జగిత్యాల జిల్లాపోలీసులుఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు,వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ పి. ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. దుకాణాలపై ఆకస్మిక దాడులుగాలిపటాల విక్రయాలు అధికమయ్యే దృష్ట్యా,వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాలిపటాల దుకాణాలు, స్టేషనరీషాపులు,తాత్కాలిక విక్రయ కేంద్రాలపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిషేధిత చైనా మాంజాను ఎవరూ విక్రయించకుండా దుకాణదారులను అప్రమత్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కుమార్ చైనా మాంజా వల్ల జరిగే తీవ్ర ప్రమాదాలను దుకాణదారులకు వివరించారు. ఈ సింథటిక్ దారంద్విచక్రవాహనదారుల మెడకు చుట్టుకుని ప్రాణాలు తీస్తోందని చిన్నారుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందిఅనిఈ మాంజా వల్ల అనేకపక్షులుగాయాలపాలై ప్రాణాలుకోల్పోతున్నాయి అనిఎవరైనా సరే నిషేధిత చైనా మాంజాను విక్రయించినా,నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము," అని ఎస్ఐ ఉదయ్ కుమార్ హెచ్చరించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జీ టీ) ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కేసులునమోదుచేయబడతాయని ఆయన స్పష్టం చేశారు.చైనా మాంజా వల్ల జరిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకుని,ప్రజలు దానిని కొనుగోలు చేయకుండా పోలీసులకుసహకరించాలని ఎస్ఐ ఉదయ్ కుమార్ విజ్ఞప్తిచేశారు.సాంప్రదాయ దారాలను మాత్రమే ఉపయోగించి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎస్సై ప్రజలకుసూచించారు.తనికిలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది ఏ ఎస్సై శ్రీనివాస్,కానిస్టేబుల్ నరేష్,రత్నా సాగర్ పాల్గొన్నారు.

# వివేకానంద స్వామి జయంతి

**టీ మీడియా, జనవరి 10, ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో రక్త దాతలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణ యువత ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. దాదాపు 40 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాలు సూరంపల్లి రమేష్, జిందే శ్రీనివాస్, సూపే చందు బిజెపి పట్టణ అధ్యక్షులు మండల సురేష్ టీచర్ సంతోష్ పట్టణ ఆర్యవైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేట్ ఎస్సై భాను ప్రకాష్ రెడ్డి అరెస్ట్

- చంచల్‌గూడ జైలుకు తరలింపు

**టి మీడియా, జనవరి 10 ,హైదరాబాద్ బ్యూరో:**




అంబర్‌పేట్ ఎస్సై భాను ప్రకాష్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బెట్టింగ్ అప్పులు తీర్చేందుకు రికవరీకి సంబంధించిన సొత్తును కాజేసి తాకట్టు పెట్టిన వ్యవహారంలో భాను ప్రకాష్ రెడ్డి పాత్ర వెలుగులోకి రావడంతో అరెస్ట్ చేశారు. అంతేకాకుండా తన సర్వీస్ రివాల్వర్‌ను ఎక్కడో పోగొట్టుకున్నట్లు భాను ప్రకాష్ వెల్లడించారు. ట్రైన్‌లో ప్రయాణిస్తున్న సమయంలో రివాల్వర్ పోయిందని అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చిన ఆయన, ఎంత వెతికినా ఆయుధం దొరకలేదని కన్ఫెస్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. సర్వీస్ రివాల్వర్ లాంటి కీలక ఆయుధం గల్లంతు కావడం భద్రతాపరంగా తీవ్ర అంశంగా మారడంతో విచారణ మరింత లోతుగా కొనసాగుతోంది. భాను ప్రకాష్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్--2 ఉద్యోగం కూడా పొందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడికి రిలీవ్ చేయాలని ఇప్పటికే రిక్వెస్ట్ పెట్టుకున్నట్లు సమాచారం అందింది. అయితే ఈ కేసులో అరెస్టు కావడంతో ఆ ప్రక్రియపై కూడా అనిశ్చితి నెలకొంది. భాను ప్రకాష్ రెడ్డిపై నమోదైన ఆరోపణలపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతుందని, అవసరమైతే మరిన్ని కేసులు నమోదు చేసే అవకాశం ఉందని పోలీసులు స్పష్టం చేశారు.

# ఆయన టెండర్ వేస్తే దక్కి తీరాల్సిందే

- ఆ ఒక్కడి కోసం అధికారుల ప్రత్యేక రూల్స్!

**టి మీడియా, జనవరి 10 ,హైదరాబాద్ బ్యూరో :**

శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఎంటమాలజీ విభాగంలో ఒప్పంద కార్మికుల సరఫరాకు సంబంధించి టెండర్లు పిలిచారు. ఇందుకోసం నలుగురు కాంట్రాక్టర్లు పోటీపడ్డారు. 15-24 శాతం వరకు తక్కువ ధరలకు టెండర్లు వేశారు. ఒక కాంట్రాక్టర్ మాత్రం నామమాత్రంగా తక్కువ ధరకు టెండర్?ను వేశారు. మిగిలిన కాంట్రాక్టర్లపై అనర్హత వేటు వేసేందుకు ఉన్నత స్థాయిలో పైరవీలు జరుగుతున్నాయని తెలుస్తోంది. తనకే టెండర్ దక్కేవిధంగా చక్రం తిప్పుతున్నారాయన .జీహెచ్ఎంసీలో (గ్రేటర్? హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) ఎక్కడైనా సరే ఆయన టెండర్ వేస్తే దక్కాల్సిందే. సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు సైతం అతనికే మొగ్గు చూపుతున్నారు. అతడి కోసం జోన్‌కొక నిబంధన పెడుతున్నారు. ప్రధాన కార్యాలయంలోని ఓ సీఈ స్థాయి అధికారి అండదండలు సదరు కాంట్రాక్టర్?పై పుష్కలంగా ఉన్నాయి. మిగిలిన గుత్తేదారులంతా ఇటీవల ఆయనపై ఫిర్యాదు చేశారు. 'ఈ ఒక్కసారికి వదిలేయండి' అంటూ సదరు అధికారి కాంట్రాక్టర్లకు నచ్చజెప్పారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**భారీ నజరానాలు**

ముఖ్యంగా శేరిలింగంపల్లి, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, ఖైరతాబాద్ జోన్లలో ఆ గుత్తేదారుదే హవా. ఒక్క పాతబస్తీ జోలికి మాత్రం వెళ్లడం లేదు. టెండర్లన్నింటినీ ఎక్సెస్‌కు (అధిక రేట్లకు) దక్కించుకుంటున్నారు. అందుకు ప్రతిఫలంగా అధికారులకు నజరానాలు ఇస్తున్నట్లు సమాచారం.




ఆ గుత్తేదారు ఓ పేరుతో సంస్థను ఏర్పాటు చేశాడు. ఓ మహిళను భాగస్వామిగా చేర్చుకొని వ్యక్తిగత పాన్‌కార్డును జత పరుస్తున్నారు. సంస్థ పాన్‌కార్డు అయితే 1 శాతం ట్యాక్స్? చెల్లించాల్సి ఉంటుంది. అదే వ్యక్తిగత పాన్‌కార్డుతో 0.5 శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. ఆ విధంగా రూ.కోట్లలో పన్ను ఎగవేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నాడు.ప్రధాన కార్యాలయంలో ఉండే ఓ చీఫ్ అధికారి పూర్తిస్థాయి సహకారం ఉంది. టెండర్లలో ఏవో మతలబులు సృష్టించి, మిగిలిన వారిపై అనర్హత వేటు వేసే పని ఆయన తీసుకుంటున్నారు.

**జోనుకో నిబంధన ! :**

ఖైరతాబాద్ జోన్ పరిధిలో టెండర్లకు టర్నోవర్ మెలిక పెట్టి చిన్న కాంట్రాక్టర్లపై అనర్హత వేటు వేయించారు. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం దీన్ని అమలు చేయలేదు.ఎల్బీనగర్ జోన్ పరిధిలో అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్‌లో మతలబు పెట్టారు. ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్?ను కూడా తనకు అనుకూలంగా మలుచుకున్నారు.కూకట్‌పల్లి జోన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో అన్ కండిషనల్ సాల్వెన్సీ ధ్రువపత్రాన్ని జత పర్చాలనే కొత్త నిబంధన పెట్టి కొంతమందిపై వేటు వేయించారు. ఇదే రూల్ ఇతర జోన్లలో వర్తింపజేయలేదు. జీహెచ్ఎంసీలో మొత్తం ఒప్పంద కార్మికులకు సంబంధించి గత ఏడాది బడ్జెట్‌లో రూ.632 కోట్లు వెచ్చించారు. ఈ మొత్తంలో సగం దుర్వినియోగం అవుతున్నాయన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఇప్పటికే విజిలెన్సు విచారణ కూడా జరిగింది.

**ఇంజినీర్లతో కుమ్మక్కై అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు :**

మరోవైపు భవన నిర్మాణదారులు విద్యుత్తు కనెక్షన్లు పొందేందుకు అక్రమదారులు తొక్కుతున్నారు. అంటే ఏదో 50, 100 గజాల్లో ఇళ్లు కట్టుకునే సామాన్యులు మాత్రమే కాదు, ఆకాశ హర్మ్యాలు నిర్మిస్తున్న బడా సంస్థలే ఈ అడ్డదారులు తొక్కేందుకు వెనకాడటం లేదు. నకిలీ ఆక్యుపెన్సీ పత్రాలు (ఓసీ) సమర్పించి, ఇంజినీర్లతో కుమ్మక్కై అక్రమంగా విద్యుత్తు కనెక్షన్లను పొందుతున్నాయి. విజిలెన్స్, విద్యుత్తు చౌర్య నిరోధక విభాగం (డీపీఈ) విచారణలో ఈ తరహా అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తుండటం తీవ్ర ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

**10 మీటర్ల ఎత్తు దాటితే తప్పనిసరి**

సాధారణంగా విద్యుత్తు కనెక్షన్ పొందాలంటే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. నిర్మాణ సమయంలో కేటగిరి-8 కింద తాత్కాలికంగా విద్యుత్తు కనెక్షన్?ను జారీ చేస్తారు. నిర్మాణం పూర్తయ్యాక గృహ, వాణిజ్య కనెక్షన్లను జారీ చేస్తారు. 10 మీటర్ల ఎత్తు దాటిన భవనాలకు ఆయా సంస్థలు జారీ చేసే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్(ఓసీ) తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఇది లేకుండా జారీ చేయవద్దని ఇటీవల తెలంగాణ హైకోర్టు సైతం డిస్కంను ఆదేశించిన విషయం తెలిసిందే. గతంలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా జారీ చేసిన భవనాల కనెక్షన్లకు సంబంధించి టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు డీపీఈ, విజిలెన్స్ ఇప్పటికే విచారణ చేపట్టాయి.

# ప్రాణం తీసిన వేగం

- రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**టి మీడియా, జనవరి 10 ,హైదరాబాద్ బ్యూరో :**




అతివేగం మరో యువకుడి నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కాప్రా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కాప్రాలోని కట్టమైసమ్మ ఆలయం సమీపంలో నివాసం ఉంటున్న ఎం. శేఖర్ (23) కార్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి శేఖర్ తన బైక్‌పై నేతాజీ నగర్ చౌరస్తా నుంచి ఇంటి వైపు వస్తుండగా, కట్టమైసమ్మ ఆలయం సమీపానికి చేరుకున్న సమయంలో ఎదురుగా వచ్చిన మరో బైక్ అతివేగంగా వచ్చి శేఖర్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శేఖర్ తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే విషయాన్ని అతని యజమాని రాఘవుల శివకు తెలియజేశారు. 108 అంబులెన్స్ ద్వారా శేఖర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న శేఖర్ తల్లిదండ్రులు ఆస్పత్రికి చేరుకున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో శుక్రవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ శేఖర్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి ఎం. గంగయ్య ఫిర్యాదు మేరకు కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. బైక్‌ను నిర్లక్ష్యంగా, అతివేగంగా నడిపిన వ్యక్తి వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఆర్యవైశ్య నూతన కార్యవర్గం

**టీ మీడియా, జనవరి 10 ,ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు వాసవి క్లబ్ 2026 నూతన కార్యవర్గాన్ని ఎంచుకున్నారుఅధ్యక్షుడి కల్వ గురు ప్రసాద్, కార్యదర్శి ఏపూరి కిరణ్ కుమార్ కోశాధికారి కాపర్తి రామక్రిష్ణ వనిత క్వీన్స్ అధ్యక్షురలిగా ఏపూరి సరిత, కార్యదర్శి ఓరుగంటి వీణా,కోశాధికారి కాపర్తి శ్వేత లను ఎన్నుకున్నారు. అంతకుముందు వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ ఆర్యవైశ్యులు, తాళ్లపల్లి నాగరాజు, పులిమామిడి రమేష్, కొండా నరేష్, సూరంపల్లి నవీన్, రాముని నీలేష్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు

**టీమీడియాజనవరి10, ఆత్మకూర్:**

సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు పోలీసులు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ ఎస్ఐలు ప్రజలకు పలు సూచనలు చేశారు.ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.

ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకుంటే ఉత్తమం.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ ప్రత్యక్షంగా చూసుకోవడానికి వీలుంటుంది. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి.

# పురపాలక ఎన్నికల్లో 75 రకాల గుర్తులు

**(మొదటిపేజీ తరువాయి...)**

అదనపు కలెక్టర్లు, పురపాలక, కార్పొరేషన్ల కమిషనర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 12వ తేదీన తుది ఓటర్ల జాబితా, 13న పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి, వాటిని ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టి-పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని రాణి కుముదిని ఆదేశించారు. 16వ తేదీన పోలింగ్ స్టేషన్ల వివరాలతో పాటు ఫొటోతో కూడిన ఓటర్ల తుది జాబితా ఆయా వార్డుల్లోని పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రచురించాలని ఆమె సూచించారు.

**పురపాలక ఎన్నికలపై ప్రధాన పార్టీల ఫోకస్**

మరోవైపు పురపాలిక ఎన్నికలపై ప్రధాన పార్టీలు గురి పెట్టాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను విశ్లేషించుకున్న ఆయా పార్టీల నాయకులు పుర బరిలో సమర్థులను నిలిపేందుకు సమాయత్తమవుతున్నారు. ఎలాగైనా అధ్యక్ష పీఠం దక్కించుకోవాలని వ్యూహాలు రచిస్తున్నాయి. ఇందుకోసం పార్టీలో మంచి పేరు, వ్యక్తిత్వం కలిగిన వారిని ఎంపిక చేసే పనిలో ఆయా పార్టీల నాయకులు బిజీగా ఉన్నారు. పార్టీ బలం కొంత తోడైతే వ్యక్తిగతం కలిసి వస్తే గెలుపునకు బాటలు పడతాయని చాలా మంది భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే పార్టీ సమావేశాలను నిర్వహిస్తూ ఆశావహుల అభిప్రాయాలను కోరుతున్నాయి. ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటే పట్టణ ప్రాంతాలపై మరింత పట్టు ఉంటుందని, రానున్న ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు అవకాశముంటుందని నాయకులు చెబుతున్నారు.

**ఖర్చుల విషయంలో**

ఛైర్మన్ పదవిని ఆశిస్తున్న వారు మిగతా సభ్యుల ఎన్నికకు కొంత ఆర్థికంగా సాయపడాలని చెబుతుండడంతో ఆశావహుల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు మారుతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీగా సమావేశాలు నిర్వహిస్తూ తమ నాయకులకు దిశానిర్దేశం చేస్తున్నాయి. పరిగి, కొడంగల్ ప్రాంతాల్లో బీజేపీ పట్టు లేకపోవడంతో తాండూరు, వికారాబాద్ ప్రాంతాల్లో కనీసం కొన్ని వార్డు స్థానాల్లోనైనా పోటీ చేయాలని ప్రణాళిక రచిస్తోంది. ఎవరికి వారు ఖర్చులు పెట్టుకుంటే భారం ఉండదని భావిస్తున్నప్పటికీ ఛైర్మన్ పదవి ఎంపిక విషయంలో తేడాలొస్తే ఇబ్బందికరమని అంతర్గతంగా ఆలోచనలో పడ్డారు.

**రంగంలోకి తాజా మాజీలు**

ఎన్నికల రంగంలోకి తాజా మాజీలు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకోసం రిజర్వేషన్ల పరిస్థితి ఎలా ఉంటుందోనని వారు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఏ ప్రాంతంలో తమకు అనుకూల ఓటర్లు ఉన్నారు అనే దానిపై ఆరా తీస్తున్నారు. ఎక్కడ అవకాశం వచ్చినా పోటీకి సై అనే విధంగా సిద్ధమవుతున్నారు.

**భిన్న ఫలితాలతో మరింత అప్రమత్తం**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో పలు మండలాల్లో భిన్నమైన ఫలితాలొచ్చాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఈసారి అభ్యర్థులను ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకుంటోంది. కౌన్సిలర్ అభ్యర్థులు అన్ని స్థానాల్లో విజయం సాధించడంతోపాటు ఛైర్మన్ పదవిని దక్కించుకునేందుకు నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్‌రెడ్డి, తమ్మన్నగారి రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, కొప్పుల మహేశ్‌రెడ్డి పార్టీ సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ నాయకులను పిలుపునిచ్చారు.

# తెలంగాణలో డిగ్రీలో ఇంటర్న్‌షిప్ తప్పనిసరి

**(మొదటిపేజీ తరువాయి...)**

కళాశాలల్లో చేరుతున్న వారిలో అధిక శాతం మంది పేద, దిగువ మధ్య తరగతి వారుంటున్నారని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే వారికి ఇంటర్న్‌షిప్ కాలానికి నెలకు కొంత స్టైపెండ్ చెల్లించాలని విద్యాశాఖ నిర్ణయానికి వచ్చింది. అందుకు ఆయా వర్సిటీలు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆ మొత్తాన్ని చెల్లించేలా కసరత్తు చేస్తోంది. వర్సిటీలు తమ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు స్టైఫెండ్ చెల్లిస్తాయి. కొంత మొత్తం విద్యామండలి తన వాటాగా ఇస్తుంది. ఆయా పరిశ్రమలు ఇంకొంత చెల్లించేలా చేయాలన్నది ఆలోచన. ఈ దిశగా కసరత్తు జరుగుతోంది.

**దీనికోసం ప్రత్యేక పోర్టల్**

విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ లేదా అప్రెంటిస్‌షిప్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వం, వివిధ నియంత్రణ సంస్థలైన ఏఐసీటీఈ, యూజీసీ చెబుతూనే ఉన్నాయి. ఏఐసీటీఈ దీనికోసం ప్రత్యేక పోర్టల్‌నే ప్రారంభించింది. అయినా అధిక శాతం మంది బీటెక్ విద్యార్థులకే ఇంటర్న్‌షిప్ అమలు కావడం లేదు. ఆయా విద్యాసంస్థలతో పరిశ్రమలకు అనుసంధానం లేదు. ఫలితంగా ఇంటర్న్‌షిప్ కొన్ని ప్రముఖ కళాశాలలకే పరిమితమైంది.

**బీటెక్‌లో రెండు ఇంటర్న్?షిప్?లు** : రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇంజినీరింగ్ సిలబస్‌ను ఉన్నతీకరించేందుకు బీటెక్ విద్య స్వరూపాన్ని ఇప్పటికి అనుగుణంగా మార్చేందుకు నియమించిన నిపుణుల కమిటీ పలు సిఫారసులు చేసింది. బీటెక్ రెండో ఏడాది రెండో సెమిస్టర్‌లో ఒకటి, మూడో ఏడాది రెండో సెమిస్టర్ పూర్తయ్యే నాటికి మరొకటి ఇండస్ట్రియల్ ఇంటర్న్‌షిప్‌లు తప్పనిసరని పేర్కొంది.

**పోటీ ప్రపంచంలో నెగ్గడానికి** : విద్యార్థులకు సర్టిఫికేట్‌తో పాటు ఉపాధి, ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నేటి జాబ్? మార్కెట్లో ఎంత పోటీ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దేశంలోని నిరుద్యోగుల సంఖ్యను ఒకసారి పరిశీలిస్తే ఈ విషయం మనకు స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే చదువు పూర్తైన తర్వాత కచ్చితంగా ఇంటర్న్?షిప్? చేయడం మంచిది. దీనివల్ల జాబ్? మార్కెట్?కు కావాల్సిన స్కిల్స్ నేర్చుకోవచ్చు. త్వరగా ఉద్యోగం పొందవచ్చు.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి** : సాధారణంగా ఇంటర్న్?షిప్ వ్యవధి 30 రోజుల నుంచి 3 నెలల వరకు ఉంటుంది. కనుక ఈ స్వల్ప వ్యవధిలోనే ఉద్యోగానికి అవసరమైన అన్ని నైపుణ్యాలు నేర్చుకోవాలి. ఎందుకంటే నేడు చాలా కంపెనీలు మీ డిగ్రీల కంటే, పని అనుభవానికే పెద్ద పీట వేస్తున్నాయి. మీరు ఇంటర్న్?షిప్?లో చేరితే చాలు సదరు కంపెనీలోకి మిమ్మల్ని అధికారికంగా అనుమతించి అక్కడ జరుగుతున్న పనిలో/ ప్రాజెక్టులో మీకు భాగస్వామ్యం కల్పిస్తారు.



# చెరువులో అక్రమంగా మోటర్లు

**టీ మీడియా, జనవరి 10, మాల్హర్:**



జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా మల్హర్ రావు మండలం నాచారం గ్రామం గొర్లకుంట్ట చెరువు లో నీరు అక్రమర్కులు, మోటార్ ను పెట్టి. వ్యవసాయం భూములు కు నీరు సొమ్ము చేస్తున్నారు సుమారు 20. ఎకరాలకు నీరు వాడుతున్నారు ..పంటలు పండిస్తున్నారు. రాబోయే రోజు లో ఎండల మండుతుంటాయి. మనుషుల తొ పాటు పశు పక్ష్యాధులు గుప్పెడు నీరు కు అల్లాడుతుంటాయి. నీటి వనరుల ను ఎంత రక్షిచుకుంటే అంత ప్రయోజనం అని ప్రభుత్వశీ అధికారులు చెబుతున్నారు అందు కనుగుణశీగా. నీటి వనరులైన చెరువులు కుంటలు అభివృద్ధికి ప్రభుత్వ భారీ వేచిస్తుంది కానీ కొందరు అక్రమార్క్ లు నీరు సరపార చేస్తున్నారు . సంబంధిత అధికారులు. స్పంధిచి. గుంట్ల చెరువు పై పెట్టిన మొటర్ సిజ్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జైభీమ్ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

**టీమీడియాజనవరి10, ఎండపల్లి :**



మానవత్వం, సేవలే పరమావధిగా పనిచేస్తున్న జైభీమ్ సేవాసమితి మాదిగ సంఘం, మండల కేంద్రమైన ఎండపల్లిలో మరోసారి తమగొప్ప సేవాగుణాన్ని చాటుకుంది. దహన సంస్కారాలకు హాజరైనవారికీ సేవసమితి, మాదిగసంఘం ఆధ్వర్యంలో అన్నదానకార్యక్రమాన్ని ఏర్పాటుచేసారు..సంఘం వారికీమృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు అభినందించారు.. ఈ కార్యక్రమంలో జైభీమ్ సేవాసమితి మాదిగ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మాల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**టీమీడియా,జనవరి10,ఎండపల్లి:**



కొండాపూర్ గ్రామ మాల సంఘంఆధ్వర్యంలో శనివారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని కొండాపూర్ గ్రామంలో మాల సంఘం సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది.ఈ సమావేశంలో సంఘం బలోపేతంకోసం,సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులందరి ఆమోదంతో నూతన అధ్యక్షులుగా గుమ్మడి లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులుగా మన్నే రమేష్ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు సంఘం సభ్యులు, గ్రామపెద్దలుఅభినందనలు తెలిపారు.

# మసీద్ నిర్మాణానికి భూమి పూజ

**టీ మీడియా, జనవరి 10, చిన్నంబావి**



:చిన్నంబావి మండల పరిధిలో నూతన మసీద్ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం, మత పెద్దల పిలుపు మేరకు నూతనంగా నిర్మిస్తున్న మాజీద్ భూమి పూజ, మరియు బోరు, వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్, ఉప సర్పంచ్ బిచ్చన్న, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ముస్లిం మత పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

# హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

**టీ మీడియా, జనవరి 10, మేడ్చల్ :**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ గండి మైసమ్మ దగ్గర విటాలిస్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని దాకాయి భోగి మంటలు భోగి పళ్ళు పోయడం పాలు పొంగించడం గాలిపటాలు ఎరివేయడం ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు విద్యార్థులకు సంక్రాంతి ప్రత్యేకతను తెలియజేశారు ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ అశ్విన్, ప్రియాంక, ప్రిన్సిపల్ పరిమళ ఆధ్వర్యంలో జరిగాయి వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించడం, భోగి మంటలను ఏర్పాటు చేయడం గాలిపటాలను ఎగిర వేయడం భోగిపల్లును విద్యార్థులకు ఆశీర్వచనాలుగా తలపై ఇలా విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలియజేశారు, ప్రతి విద్యార్థిని కూడా ఒక మంచి సందేశ్ ఆత్మకమైన ముగ్గులను రంగులతో అందంగా వేయడం ఉపాధ్యాయులందరినీ ఆకర్షించింది అని తెలియజేస్తూ అందరికీ ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకను చూసి విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మంత్రి చొరవతో మిషన్ భగీరథకు కొత్త బోర్ వెల్

**టీ మీడియా,జనవరి 10,ధర్మారం:**



ధర్మారం మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీపరిధిలోని బోయపల్లె వద్ద గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌కు తాగునీటి సరఫరానుమెరుగుపరిచేందుకు నూతన బోర్‌వెల్‌ను స్థానికశాసనసభ్యులు,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,సహకారంతో బోర్‌వెల్ పనులు పూర్తి చేసారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు ఈ నూతన బోర్‌వెల్‌నులాంఛనంగా ప్రారంభించారు. గ్రామ నాయకులు కొబ్బరికాయలు కొట్టి బోర్ పంపును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్చా మలనాగభూషణం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య మాజీ సర్పంచ్ తాళ్ళ మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు నెరువట్ల మల్లయ్య,వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య ఆంజనేయులు, ఇతరనాయకులు,స్థానికులు పాల్గొన్నారు.నూతన బోర్‌వెల్ ఏర్పాటు పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**టీ మీడియా, జనవరి 10,మేడ్చల్;**



యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఆరోగ్యవంతమైన జీవనం, మనోధైర్యం, స్నేహభావం పెరుగుతాయని పేర్కొన్నారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల క్రీడా ఆవరణలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కబడి, వాలీబాల్ క్రీడా పోటీలను ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అధికారికి రిషిపాల్, సిఐ రమణారెడ్డి, ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సద్ది విజయభాస్కర్ రెడ్డి , వెంకటేష్ గౌడ్, రాజేష్,హుస్సేన్, నరసింహారెడ్డి,కొమ్ము శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, వేణు, రాజశేఖర్, మురళి, దేవేందర్ రెడ్డి పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మొగులయ్య, సదానంద రెడ్డి, సత్యనారాయణ, మోహన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, వాసుదేవరెడ్డి, నరహరి, ఆంజనేయులు, గోపాల్ రుక్మారెడ్డి అశోక్, మురళి , రాజు, ఏ కృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి, కులసంఘాల నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

- ఎస్సై భూమేష్

**టీ మీడియా, జనవరి 10, రామకృష్ణాపూర్:**




క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ ఎస్సై భూమేష్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం డిజిటల్ మీడియా రంగంలో రాణిస్తున్న టీ మీడియా 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ను ఎస్సై చేతుల మీదుగా క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ టీ మీడియా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలను అందిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు చేరవేయడంలో అగ్రభాగాన ఉండాలని మరింత ఆదరణ పొందాలని రామకృష్ణాపూర్ ఎస్సై ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జంగు, టీ మీడియా రిపోర్టర్ సురేందర్, మోర రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసులోముగ్గురు అరెస్ట్

**టి మీడియా ,జనవరి 10, నర్వ:**



నర్వ మండలం పాతల్చేడ్ గ్రామ మములో జరిగిన ఈ కేసులో బాధితురాలు రాజుపల్లి జయప్రద, భర్త శివా రెడ్డి, నివాసం పాథెర్చెడ్ గ్రామం బాధితురాలు తేదీ 09 న జరిగిన ఘటనలో బైక్‌పై వచ్చి చైన్ స్నాచింగ్ చేసి 24 గ్రాముల బంగారు గొలుసును నిందితులు అపహరించారు. ఆమె ఫిర్యాదు మేరకు నర్వ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం చేశారు. సుదీర్ఘ దర్యాప్తు ఆధారంగా, ప్రజలను ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకొని మోటార్ సైకిల్‌పై వచ్చి బంగారు గొలుసులు లాక్కుని పరారయ్యే కార్యకలాపాలు నిర్వహిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

అరెస్ట్ అయిన నిందితులు

కుర్వ రాములు, గట్టు వెంకటేష్ ,ద్యాం వెంకటేష్, ముగ్గురు నాగల్కద్మూర్ గ్రామం, అమరచింత మండలం. ముగ్గురు నిందితులను పోలీస్ కస్టడీలోకి తీసుకొని అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం తేదీ 10 న నారాయణపేట లోని అదనపు న్యాయస్థానం ముందు హాజరు పరచగా వారిని జుడీషియల్ రిమాండ్‌కు పంపనైనది.



# అంగన్వాడీ కేంద్రంలోసంక్రాంతి వేడుకలు

**టీ మీడియా,జనవరి 10,ధర్మారం:**

మండలంలోని నాయకంపల్లి తండా అంగన్వాడీ కేంద్రంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ టీచర్ ఎదుల్ల. దేవేంద్ర విద్యార్థులతో కలిసి ఈ వేడుకలను పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా తీర్చిదిద్దారు. అంగన్వాడీటీచర్, విద్యార్థులు కలసి పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, తోరణాలతో అలంకరించారు. చిన్నారులు వేసిన ఆకర్షణీయమైన రంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంక్రాంతి పండుగలో భాగమైన భోగిపండ్లను ముగ్గులలో చేర్చి, ఉల్లాసంగా భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి టీచర్ సంప్రదాయ బద్ధంగాచకినాలు సహా వివిధర కాలపిండి వంటలు తయారు చేశారు. అంగన్వాడీ కేంద్రంఅంత సంక్రాంతి శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా టీచర్ దేవేంద్ర మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికీ ఎంతో గొప్పదైన పండుగ అని చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి తండపాఠశాలప్రధానోపాధ్యాయులు దశరథ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు దేవేంద్ర, శిల్ప, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు స్వరూప, మమత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా సంగ రమేష్

**టీ మీడియా,జనవరి10, ఎండపల్లి:**



సర్పంచ్ ల ఫోరంమండలఅధ్యక్షుడిగా రాజరాంపల్లి గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు ఏకదాటిపైకి వచ్చి,రమేష్ యాదవ్ నాయకత్వానికి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.ఈ ఏకగ్రీవ ఎన్నిక సందర్భంగా, నూతన అధ్యక్షుడికి పలువురు సర్పంచ్ లు, మండల నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంగ రమేష్ యాదవ్ మాట్లాడుతూ,మండలంలోని గ్రామాల అభివృద్ధి, సర్పంచ్ ల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బి.ఎస్.పి నాయకునికి సన్మానం

**టీ మీడియా, జనవరి 10, పెద్దపల్లి:**



పెద్దపల్లి మండలంరాంపల్లి గ్రామానికి చెందిన మూడవవార్డు సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బిఎస్పి నాయకుడు బొంకూరి దుర్గయ్యని, ఎమ్ .ఆర్ .పి ఎస్ నాయకులు కల్వల మల్లేష్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ రాంపల్లి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామానికి అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకున్నందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, ఏ కష్టం వచ్చినా ముందుండే నాయకుడు దుర్గయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమశీ లో ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు కల్వల మల్లేష్,అరికిళ్ల లక్ష్మణ్,పెర్క సత్యనారాయణ,తాశీద్ర శ్రీనివాస్,మల్యాల రవి,బొంకూరి శ్రీధర్,విజయ్ తధితరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని దోచుకోవడం సరికాదు

- బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్

**టీమీడియాజనవరి10, సుల్తానాబాద్ :**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సుల్తానాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమనాథ ఆలయంపై 1026వ సంవత్సరంలో మహమ్మద్ గజని పలుమార్లు దాడి చేసి ఆలయాన్ని ధ్వంసం చేసి ఆలయంలో ఉన్న విలువైన సంపదను దోచుకువెళ్లడం జరిగింది,అనంతరం 1951వ సంవత్సరంలో ఆలయం పునరనిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోంనాథ్ స్వభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగా సహస్త్ర సంకల్ప యాత్ర చేయడం మంచి కార్యక్రమం అని, సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గుడిమిట్ట పల్లి శివాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి , హాజరై ఓంకార జపం కార్యక్రమం చేసి విశేష పూజలు అందుకున్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,మండల ప్రధానకార్యదర్శి కొల్లూరి సంతోష్, ఉపసర్పంచ్ పొన్నం మణికాంత్, యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్కా భాగ్యలక్ష్మి,శేఖర్ మాస్టర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు...